


"ఒక్కసారి ఆగండీ!" అంది శ్రీమతి.

బజారుకు వచ్చినపుడు నన్ను ఆపేదీ, నడిపించేదీ శ్రీమతియే కాబట్టి ఆ మాటలు వింటూనే తక్కున ఆగిపోయాను. యెందుకని అడగడం నాకు అలవాటు లేదు. అడిగినా అడక్కపోయినా వివరాలు నాకు తెలియనే తెలుస్తాయి.

భువనేశ్వర్లో బర్మా జనరల్ స్టోర్సు చెప్పుకోదగ్గ డిపార్ట్‌మెంటల్ షాపు. అక్కడ అన్ని రకాల వస్తువులూ దొరుకుతాయి- బట్టలు తప్ప! ఆడవాళ్ళను ఆకర్షించే ఫ్యాన్సీ గూడ్సు అక్కడ మరీ ఎక్కువగా ఉంటాయి. ఇటీవలే ఆ షాపులో కొన్ని ప్రత్యేకమైన వస్తువులను కష్టమర్సు కళ్ళబడి ఆకర్షించేలా షో కేసుల్లో పెట్టే పద్ధతి ఆరంభమయింది. అలాంటి ఆకర్షణకు గురయ్యే ప్రస్తుతానికి

...్రమతి ఆగింది. ఆమెను ఆకర్షించిన వస్తువు ...కూ చూపించింది. అది తళ తళ ...రుస్తున్న గ్లాసుల సెట్టు. మొత్తం ఆరు ...సులు, ఒక ట్రే ఉన్నాయి.

"చాలా బాగున్నాయి కదండీ!" అంది ...్రమతి.

"అవును-" అన్నాను ముక్తసరిగా.

"ఇంత మంచి క్వాలిటీ సరుకు ధర ...రవై రూపాయలే కావడం ఆశ్చర్యంగా ...ందండీ-" అంది శ్రీమతి.

శ్రీమతి యింటి పెత్తనం తీసుకున్నాక ...్వాలిటీ గురించీ, చౌక ధరలు గురించి ...ంచుకోవడం మానేశాను. సెట్టు నాకూ ...గానే కనిపించింది కానీ ధరకు ఆశ్చర్యం ...గలేదు. కానీ శ్రీమతి సంతృప్తికోసం ...శ్చర్యాన్ని నటించి-"జేబులో పది రూపాయలే ఉన్నట్లున్నాయి-" అన్నాను.

నేను ఆఫీసర్నే కానీ లక్షాధికారిని కాను. శ్రీమతి కూడా దుబారా మనిషి కాదు. అయినప్పటికీ అవసరాలన్నీ అయేక ఇంకా కొన్ని వందలు జీవితంలో మిగుల్తాంటే మాకు తెలియకుండానే అవసరాలు కూడా పెరిగి జీతపు స్థాయినందుకున్నాయి. ఈ విషయాన్ని కాస్త ఆలశ్యంగానే అయినప్పటికీ గుర్తించి ఖర్చులు తగ్గించుకోవడానికిగానూ ఇటీవలే ఒక పద్ధతి ప్రారంభించాము. బజారుకు వచ్చినప్పుడల్లా జేబులో పాతిక రూపాయలకు మించి ఉంచుకోకూడదని. ఈ రోజు యిప్పటికి పళ్ళకోసం, కూరగాయలకోసం పదిహేను రూపాయలదాకా ఖర్చుపెట్టాం. పది రూపాయలు మాత్రమే ఉన్నాయి.

నా సమాధానం విని శ్రీమతి నిట్టూర్చి- "రేపు వచ్చి కొనుక్కుందామండీ-" అంది. ఊఁ అందామనుకున్నాను కానీ నా గొంతు పెగులలేదు. నిన్ననే నేను, శ్రీమతి కలిసి ఈ నెలలో ఇంతవరకూ అయిన ఖర్చును లెక్కవేసి గుండెలు బాదుకుని-మిగిలిన ఆరు రోజులూ అత్యవసర వస్తువుల గురించి తప్ప ఖర్చు చేయకూడదని నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయం బలం నాకిప్పుడే తెలిసింది. ఇందులో శ్రీమతిని తప్పు పట్టాల్సింది లేదు. సినిమాల పేరు చెప్పి నెలకు వంద రూపాయల పైగా ఖర్చు అవుతోందని ఈ నెల సినిమాలు మానేద్దామని నేనే అని- ఆ తర్వాత మళ్ళీ నేనే బలవంతపెట్టి శ్రీమతినీ, పిల్లల్నీ - ఇంతవరకూ నాలుగు సినిమాలకు ఈ నెలలో తీసుకువెళ్ళాను.నాకు కాస్త సినిమాల పిచ్చి.

బజార్నించి మేము ఇంటికి వెళ్ళిన అయిదు నిముషాలకు మా యింటికి ఎదురింటి భాస్కరరావు దంపతులు వచ్చారు.మా పిల్లల్ని వాళ్ళింట్లోనే వదిలి బజారుకు వెడుతూంటాము. భాస్కరరావు దంపతులకింకా పిల్లలు లేరు.


భాస్కరరావు వస్తూనే "కూరలేం కొన్నారండీ-" అని శ్రీమతిని అడిగాడు. అతను సాధారణంగా నా శ్రీమతినే పలకరిస్తాడు. అలాగని చెడుబుద్ధులేవీ లేవు. నోరారా చెల్లీ అని పిలుస్తాడు. అతను ఆడవాళ్ళలోఎక్కువ చనువుగా ఉంటాడు. అందుక్కారణం అతని హాబీ వంట కావడం.

భాస్కరరావు వంట చేయడంలో ... ...లపు ఆడవాళ్ళకు సాటి వస్తాడు. అతను

ఏమి వండినా అమృతంలా ఉంటుంది. భాస్కర్రావు వంట బాగా చేయడమే కాక వంటలో నిరంతరం పరిశోధన చేస్తూంటాడు. బ్రహ్మ సృష్టిలో లోపాలుండవచ్చునేమో కానీ-భాస్కర్రావు పాక సృష్టిలో ఏ మాత్రం లోపముండదు. చాలామంది ఆడవాళ్ళు అతనితో వంట గురించి చర్చిస్తూంటారు. వంటతోపాటే ఇతర విధాలైన ఆడవాళ్ళ కబుర్లూ వస్తాయి. ఆడవాళ్ళ మధ్య ఆడవాళ్ళలా కలిసిపోయే భాస్కర్రావును మగవాళ్ళెవ్వరూ అనుమానించరు, అపార్థం చేసుకోరు.

కొద్ది క్షణాల్లోనే భాస్కరరావు నా శ్రీమతి వంట ఇంట్లోకి నడిచారు. తెర వేయకపోతే మేము కూర్చున్నచోటు నుంచి వంటిల్లు, అందులోని మనుషులు స్పష్టంగా కనబడుతారు. ప్రస్తుతం వంటింటికి తెరవేసి లేదు. భాస్కర్రావు వంటింట్లోకి ఎందుకు వెళ్ళారో నాకు తెలుసు. అతను నా శ్రీమతికి ఇలాంటప్పుడు కూర తరుగుతూంటాడు. ఇద్దరూ వంటల గురించి పెద్ద ఎత్తున చర్చలు జరుపుతారు. దురదృష్టవశాత్తూ నాకు గానీ భాస్కర్రావు శ్రీమతి అరుణకు గానీ వంటలు పైనా, వాటి గురించి చర్చించడం పైనా ఆసక్తి లేదు. ఏకొప్పచిత్రమేమిటంటే మా ఇద్దరికీ కలిసిన ఆసక్తి ఒకటి ఉన్నది అది సాహిత్యం.

ఇక్కడ నా గురించి కొంత చెప్పుకోవాలి. నేనొక రచయితను. పేరొందిన వివిధ వార, మాస పత్రికలలో నా రచనలు ప్రచురించబడ్డాయి. అయితే నేను ఎక్కువగా కథలే వ్రాస్తూంటాను. తెలుగు దేశంలో కథలకున్న విలువ చాలా తక్కువ. వాటిని ఓపిగ్గా చదివేవాళ్ళు, చదివినా గుర్తుంచుకునే వాళ్ళు. గుర్తుంచుకున్నా రచనతోపాటు రచయిత పేరును కలిపి గుర్తుంచుకునే వాళ్ళు తక్కువ కాబట్టి అనునిత్యం నా పేరు పత్రికల్లో కనబడుతున్నా నన్ను రచయితగా గుర్తుంచుకున్న పాఠకులు బాగా తక్కువ. కానీ నా కథల్లో సమకాలీన సమాజానికి దర్పణం పడుతున్నాననీ వాటిని నలుగురు చర్చించడంవల్ల ఎన్నో ప్రయోజనాలు సిద్ధిస్తాయనీ నా ఆశ. అలా జరగడం లేదని బాధ. పత్రికాధినేతలు నన్నొక రచయితగా గుర్తించినా పాఠకులకు నేనొక రచయితగా తెలియనన్న నిజం నేను గుర్తించినా ఏమీ చేయలేకపోతున్నాను.



నా రచనలను నేను కోరిన విధంగా అర్థం చేసుకుని నన్నభిమానించే వ్యక్తి శ్రీమతి అరుణ. ఆమెకు నా రచనలంటే ఎంతో ఇష్టం. నాతో పరిచయం లభించినందుకామె ఎంతో సంతోషపడింది. నా కథ చదివినపుడల్లా మా ఇంటికి వచ్చి నన్నభినందించి-ప్రజల ఆలోచనా దృక్పథాలనుమార్చడానికి కథలే ఆయుధాలని చెప్పేది. ఆమె నన్ను ఆరాధిస్తున్నదని తెలిశాక నాకు సంతోషం కలిగింది కానీ ఆ ఆరాధనకు నేను తగననిపించేది.

"కొందరు సాహితీప్రియులు నన్నభిమానించవచ్చు. మెచ్చుకోవచ్చు. సామాన్య పాఠకులకు నా కథల్లో ఆసక్తి కనబడడం లేదు. ఎక్కడో ఏదో లోపముంది. అదితప్పకుండా నాలోనూ, నాలోని రచయితలోనూ ఉండి ఉండాలి-" అంటూండేవాడిని నేనామెతో తరచుగా.

నాతో పరిచయమైన కొద్దికాలానికే అరుణ నా కథలను కొన్నింటిని సమీక్షిస్తూ ఒక వ్యాసం నా వద్దకు తీసుకువచ్చింది. అది చదివి నేను చాలా ఆశ్చర్యపడ్డాను. ఆ సమీక్ష సమగ్రమైనది. అందులో వ్యక్తిపట్లగల ఆరాధన కనబడుతోంది. నా ప్రతి కథా ఆమెకు ఆణిముత్యంలా గోచరిస్తోంది. నేను రాశాను కాబట్టే ఆ కథ బాగున్నదనీ, నేను వ్రాసిన కథ బాగుండకపోవడానికి అవకాశంలేదనీ ఆమె అభిప్రాయపడుతున్నట్లు స్పష్టమవుతుంది. అయితే పక్షపాత వైఖరిలో వ్రాసినప్పటికీ ఆమె శైలి ముగ్ధ మనోహరంగా ఉన్నది. బహుశా నన్ను పొగడడంవల్ల నాకు అలా అనిపించేదేమో తెలియదుకానీ ఆమెలో రచయిత్రి అయ్యే లక్షణాలున్నట్లు నాకు తోచి ఆ విషయం ఆమెకు చెప్పాను.


అరుణ అమితంగా సిగ్గుపడుతూ "నేనా? కథలు వ్రాయడమా?" అంది.

"కథలు చాలామందికి స్ఫురిస్తూంటాయి. నిత్యజీవితంలో ఎందరో కల్పించి కబుర్లు చెబుతూండడం జరుగుతూంటుంది. కానీ వ్రాయడమన్నది అంత సులభంకాదు. అందుకు భాష, శైలి అవసరం. ఆ రెండూ మీకున్నాయి" అన్నాను నేను.

అరుణ సిగ్గుపడినా ఆమె కళ్ళలో ఆశ ఉన్నట్లు గ్రహించాను నేను. తర్వాత ఆమె వారంరోజులు కష్టపడి ఒక కథ వ్రాసింది. కథావస్తువులో విశిష్టత లేకపోయినా వ్రాసిన విధానం బాగుంది. కథను పేరాలుగా యెలా విడదీయాలో-సంభాషణలను యెలా వ్యక్తపరచాలో ఆమెకు వివరించి చెప్పాను. అరుణ వ్రాసిన మొదటి కథను పత్రికకు పంపేలా తయారుచేయడానికి మరో రెండు వారాలు పట్టింది. అరుణ ఉత్సాహంగా అంత కాలమూ శ్రమపడింది.

అరుణ వ్రాసిన మొదటి కథ మూడునెలల కాలంలో మూడు పత్రికల నుంచి వెనక్కు తిరిగివచ్చింది. అరుణ చాలా నిరుత్సాహపడితే మా ఆవిడ "గురువంటే మీ ఆయన్లా ఉండాలి-రోజుకో క్రొత్తవంట నేర్పుతారు. అందులో ఫెయిలవడం వుండదు. ఈ మధ్యకాలంలో నేను ఆరు కొత్తవంటలు నేర్చుకుని ఇంటికి వచ్చినవారి మెప్పుపొందాను. ఏదీ మీ గురువుగారు ఇంత కాలంలోనూ మీ చేత ఒక్కటంటే వొక్కకథ వ్రాయించారు. అది అన్ని పత్రికలకూ వెళ్ళి తిరిగివస్తోంది" అని నన్నూ అరుణనూ కలిపి గేలిచేసింది.

"ఇందులో ఆయన్నని ఏం లాభం? రాసే




"శక్తి నా కుండాలిగానీ" అంది అరుణ.

ఈ విషయాన్ని నేను సీరియస్‌గా తీసుకుని "మీ కథలోవున్న లోపం నాకు అర్థమవుతోంది. కథకు ఏదైనా చిన్న సంఘటన అవసరం. దాని ఆధారంగా పాఠకుల మనసుల్లో కలకాలం నిలిచిపోయే విధంగా కథ చెప్పాలి. మీ కథలో ఓ పెద్ద నవలకు సరిపడ కథావస్తువుంది. చాలాపెద్ద విషయాన్ని క్లుప్తంగా వివరించినట్లుండి పేలవంగా వున్నదేమో! మీ వద్ద మంచిభాష, శైలి ఉన్నప్పుడు చిన్నకథేం కర్మ—నవలే వ్రాయవచ్చు" అన్నాను.

అరుణ బుర్రలోకి ఈ మాటలు బాగా ఎక్కాయి. రెండునెలలు అహోరాత్రాలు శ్రమించి ఒక నవల రాసిందామె. ఆ నవలను నేను ఎప్పటికప్పుడు చదువుతూ అవసరమైన మార్పులు సూచిస్తూండేవాడిని. నా ఆలోచనా శక్తికి అబ్బురపడుతూ, నా సూచనలన్నింటినీ అంగీకరిస్తూ నవల పూర్తిచేసింది అరుణ. పూర్తయిన నవలను ఓపికగా చదివాను. నిజం చెప్పాలంటే కథావస్తువులో ఏ విధమైన విశిష్టతా, నూతనత్వమూ లేదు కానీ-రచన ఒక అద్భుత ప్రణయకావ్యంలా వున్నది. చదువుతున్నంతసేపూ ఏదో ఇతర లోకానికి తీసుకుపోతోంది. వర్ణనలు మనోహరంగా వున్నాయి. ఆమె ఆడది అయిపోయింది కానీ-లేకపోతే ఆ రచన చేసిన వ్యక్తిని గట్టిగా కౌగలించుకుని వుండేవాణ్ణి.

తన రచనను అదే పనిగా పొగుడుతూంటే అరుణ తలవంచుకుని "పొగడ్తలు మనిషికి సంతోషాన్ని కలుగజేస్తాయని నాకు తెలుసు. అయినా మీ పొగడ్తలకు లొంగిపోయి నేను పొంగిపోతున్నాను. కానీ ఈ రచన మీ సహకారంతో తయారైనప్పటికీ మీ కథలస్థాయికి చేరుకోలేదని నాకు తెలుసు" అంది.

"నా సహకారం గురించి మరీ ఎక్కువ చేయకండి. ఇదే సహకారాన్ని నా భార్యకు ఇచ్చివుంటే ఇటువంటి రచన తయారై వుండేది కాదు. ఈ నవల పూర్తిగా మీ కృషి ఫలితమే. మొక్కకు నీళ్ళైతే పోయగలం కానీ-మామిడి మొక్క కాకపోతే మామిడి పళ్ళు కాయించలేం కదా" అన్నాను.

అరుణ వ్రాసిన నవలను ఓ ప్రముఖ పత్రిక ప్రచురణకు అంగీకరించింది. అది సీరియల్‌గా ప్రచురించబడుతూంటే ఆ పత్రిక సర్క్యులేషన్ విపరీతంగా పెరిగిపోయింది. ఆ నవలను మెచ్చుకుంటూ పత్రికలో ఎన్నో ఉత్తరాలు ప్రచురితమవుతున్నాయి. అదే పత్రికలో అప్పుడప్పుడు సీరియల్‌తో పాటే అచ్చయిన నా కథల గురించి పాఠకులెవ్వరూ పట్టించుకోలేదు. తన రచనను పొగుడుతూ వచ్చిన ఉత్తరాలకు సంతోషించి నా రచనల గురించి ఉత్తరాలు రానందుకు బాధపడింది అరుణ. అది కేవలం ఆమె ఆరాధనకు సంబంధించిన విషయమే అయినా నాకు కొంత తృప్తి కలిగించింది.

ఆ నవల పూర్తికాగానే ఆ పత్రిక ఆమెనుంచి మరో నవలను కోరింది. ఈ పర్యాయం అరుణకు నేను మరీ ఎక్కువగా సాయపడాల్సిన అవసరం లేకపోయింది. అరుణ రెండవనవలకు ఇంకా చాలా గొప్ప రెస్పాన్స్ వచ్చింది. అయిదారు పత్రికలు అరుణను నవలలు అడిగే స్థితి వచ్చింది. అరుణకు నేను కథావస్తువులు సూచించేవాడిని. వాటిలోంచి అరుణ అత్యద్భుతమైన నవలలు సృష్టించేది. క్రమంగా అరుణకు సాహితీలోకంలో పెద్ద పేరు వస్తోంది. నేను మాత్రం యెక్కడ వేశావే గొంగళీ అన్నట్లుండిపోయాను.

"తెలుగుదేశం అదృష్టంకొద్దీ ఇక్కడ పుట్టిన రచయితలు మీరు. మీకథలు అసలైన రత్నాలు. ప్రస్తుతం ప్రజలకు కథానికలపై మోజు తక్కువగా వుంది. మీరు కూడా నవలలు రాయడం ప్రారంభించండి. మీవంటి వారి చేతినుంచి వచ్చిన నవలలవల్ల ప్రజలకు కొంత ప్రయోజనం కూడా వుంటుంది. నా నవలలూసుపోకకు తప్ప పనికిరావు" అంది నాతో అరుణ ఒకసారి.

అంతరాంతరాల్లో ఎక్కడో అరుణ ఖ్యాతికి నేను అసూయపడుతున్నాననుకుంటాను. వెంటనే ఆమె సలహా ఆచరణలో పెట్టాను. నా నవల త్వరగానే పబ్లిష్ అయింది. కానీ దానిగురించి ప్రజల్లో ఎవ్వరూ పెద్దగా చెప్పుకోలేదు. అట్టే ఉత్తరాలు రాలేదు. మరో నవల పంపమని కూడా ఆ పత్రికాధినేతలు నన్నడగలేదు. నేను చిన్నబుచ్చుకున్నాను కానీ అరుణ పొగడ్తలు నన్నాకాశానికెత్తివేశాయి "మీ నవల చదివేక నా నవలను చూస్తే చిరాకువేస్తోంది. ఇంక రచనలు చేయడం మానేయాలనిపిస్తోంది. నేను మీ స్థాయికి ఎప్పటికి ఎదిగేట్లు?"

అరుణవంక అనుమానంగా చూసి "ఈ మాటలు మీరు నిజంగానే అంటున్నారా?" అన్నాను. ఎందుకంటే రచయితగా నన్నెరిగినవాళ్ళ పేర్లు ఎన్నో చెప్పలేను కానీ రచయిత్రిగా అరుణ నెరిగినవారు లక్షల్లో వుంటారు. ఇటీవలే ఇద్దరు సినీనిర్మాతలు ఆమె నవలలు మూడింటిపై హక్కులు కొనుక్కున్నారు. అరుణస్థాయికి నేను ఎప్పుడు ఎదిగేట్లు? అని మనసులో నేను అనుకున్నాను. ఇటీవల నా భార్య అరుణను చూసి కొద్దిగా అసూయపడుతోంది కూడా. ఒకప్పుడు రచయిత భార్యగా అరుణ దగ్గర ఓ వెలుగు వెలిగిన శ్రీమతికి అరుణను మహారచయిత్రిగా గుర్తించడం కాస్త బాధగానే వుంది.

"నేను నిజంగా చెబుతున్నాను. నా కథలు సినిమాకోసం రాసినట్లుంటాయి. వాస్తవంలో అలా జరగడం కష్టమనిపిస్తుంది. కానీ మీ

జీవితంలో దీపావళి— టపాకాయ




రచనలలా కాదు. నిత్యజీవితంలో మనం రోజూ చూస్తూ కూడా గుర్తించని సంఘటన ఇంత అపూర్వమైనదా అనిపిస్తుంది? ఎప్పుడూ ఏదో కొత్తవిషయాన్ని మీ రచనలు చెబుతూంటాయి" అంది అరుణ.

అరుణ చెప్పింది కొంతవరకూ నిజమే. ఆమె ఎన్నుకునే కథావస్తువులు నేను సూచించినవే అయినప్పటికీ ఆమె నవల వ్రాశాక చూస్తే అవి చాలా సామాన్యమైనవిగా తోస్తాయి. కానీ భగవంతుడు ఆమెకు అద్భుతమైన శైలినిచ్చాడు. చదవడం మొదలుపెట్టి మధ్యలో ఆపడం ఆమె రచన విషయంలో చాలా కష్టం.

కాలం గడుస్తున్నకొద్దీ అరుణ కీర్తిచంద్రికలు తెలుగుదేశమంతటా పరుచుకుంటున్నాయి. నేనెప్పటిలాగే వున్నాను కానీ నా పద్ధతి మార్చుకోలేదు. అరుణ పద్ధతిలో నేనూ రాయగలను కానీ అలా రాయడానికి నా మనసెందుకో అంగీకరించడం లేదు. అందుకే అటువంటి కథావస్తువులు స్ఫురించినపుడు అరుణకు సూచించేవాడిని. నాలో ఏ మూలో అహం వుండేదనుకుంటాను. అసలైన రచయితను నేనేననీ అరుణ చౌకబారు రచయిత్రి అనీ తరచుగా నాకు స్ఫురిస్తూండేది. అరుణకు మాత్రం ఈ అభిప్రాయాన్ని నేను చెప్పలేదు.

అయితే అరుణ మనసును కష్టపెట్టే సంఘటనలు కూడా ప్రారంభమయ్యాయి· అరుణను అనుకరిస్తూ యెందరో రచనలు ప్రారంభించారు. వాటికి మంచి మార్కెట్ ఏర్పడింది. ఈ విధమైన రచనలు చేసేవారు ఎక్కువగా ఆడవారు కావడంతో రచయిత్రుల రచనలపై విసుర్లు ప్రారంభమయ్యాయి. ఈ విసుర్లను నేనూ కొంతవరకూ ఆనందించేవాణ్ణి.

ఆడవాళ్ల చేసేవి వంటింటి రచనలట. పుంఖాను పుంఖాలుగా వ్రాయవచ్చునట. వాటికి ఏ విధమైన ప్రయోజనమూ లేదుట. పైగా ప్రజల ఆలోచనలను పాడుచేయవచ్చునట. ఈ సాహిత్యం ఆగిపోతే అదే రచయిత్రులు చేయగలిగిన సాహిత్యసేవ అట

అరుణ ఇప్పుడు నా గురించి కలవరపడడంలేదు. తన రచనల గురించి వచ్చే విమర్శల గురించి సానుభూతి పొందడం కోసం నా వద్దకు వస్తోంది. నాకు అరుణ అంటే అభిమానం. ఆ కారణంగా రచయిత్రుల రచనలపట్ల కొందరుచేసే విమర్శలను కాస్త సీరియస్‌గా ఆలోచించాను. ఆ విమర్శలు కొంతవరకూ సబబేననిపించింది.

అయితే ఒకరోజు అరుణ కొన్ని విమర్శలనూ, కార్టూననూ నా దగ్గరకు తీసుకువచ్చి ళ్ళ నీళ్ళు పెట్టుకుంది. అప్పుడు నాకు నిజంగా ధ కలిగింది. "అసూయాగ్రస్తుల విమర్శలను మీరు లెక్కచేయనవసరంలేదు" న్నాను ఆమెను ఓదార్చడానికి.

"మీలో ఎంతో సామర్థ్యం వుంది. ఈ షయమై తీవ్రంగా ఆలోచించి ఒక వ్యాసం యలేరా?" అంది అరుణ.

వ్యాసం ఏమని వ్రాయాలి? నా అభి ాయాలు కూడా చాలావరకూ అరుణ చనలకు వ్యతిరేకంగానే వున్నాయి. నందం కలిగించేవన్నీ ఆమోదయోగ్యం నట్లే, చదివించగలిగేవన్నీ మంచి రచనలు వని నా అభిప్రాయం.

"వ్యాసమంటూ వ్రాస్తే నిష్పక్షపాతంగా వ్రాస్తాను. ఈ విషయమై ఆలోచించాలి" అన్నాడు.

"నిష్పక్షపాతంగానే వ్రాయండి. మీ తర్కంపట్ల నాకు అంతులేని గౌరవమున్నది. మహిళల రచనలపట్ల ఇటీవల వస్తున్న విమర్శలతో మీరూ ఏకీభవించిన పక్షంలో నేను రచనలు చేయడం మానేస్తాను. రచనల ద్వారా నేను డబ్బు సంపాదించుకుంటున్నాను. కానీ అది ప్రజాద్రోహమని మీరు భావించే పక్షంలో నాకా డబ్బు అవసరంలేదు" అంది అరుణ.

అరుణ అలాగనగానే నేను భయపడ్డాను. ఆమెలోని కల్పనాశక్తిని, రచయిత్రిని చంపేయడం నాకు ఇష్టంలేదు. అలాగని పక్షపాతంగా విమర్శ వ్రాయలేను. ఈ విషయమై బాగా ఆలోచించాలి అనుకుంటూనే చాలా కాలం వాయిదా వేశాను. అరుణ నొక్కించగా నొక్కించగా ఒకరోజు కూర్చుని వ్యాసం మొదలు పెట్టాను.

అన్నీ కాకపోయినా చాలావరకూ మహిళల రచనలు నేను చదివాను. వాటిపై వచ్చిన విమర్శలూ చదివాను నేను వ్యాసం మొదలు పెట్టగానే ఎన్నోరకాల ఆలోచనలు నాబుర్రలో మెదిలాయి.

అసలు మహిళల రచనలు యెక్కువగా యెందుకొస్తున్నాయి? పత్రికలూ, పబ్లిషర్లూ ప్రోత్సహించడం జరుగుతోంది కాబట్టి ఈ ప్రోత్సాహం యెందుకు లభిస్తోంది? ప్రజాదరణవల్ల! అయితే విమర్శకులెందుకు మెచ్చడము లేదు? రచన విలువకు ప్రజాదరణ గీటురాయి కాదని భావిస్తున్నారు కాబట్టి! ఇలా భావించడం సబబయిన విషయమా? జవాబు స్ఫురించలేదు.

మహిళల రచనలో అందరూ యెన్నే పొరపాట్లు ఏమిటి? అవి ఒకటేలా ఉంటున్నాయనీ—మనిషిని కలల్లోకి తీసుకుపోయి మతిభ్రమింప జేస్తున్నాయని! కలల్లోకి తీసుకుపోయి మతిభ్రమణం కలిగించడం ఇంకెవ్వరూ చేయుడంలేదా? లాటరీలు, ఎన్నికల వాగ్దానాలు చేస్తున్నాయి! మరి ఇవి పొరపాట్లుకావా? కావచ్చు కానీ రచనలు లాటరీలు ఎన్నికల వాగ్దానాల స్థాయికి దింపడం అసహ్యం! నవల కొనడంవల్ల పబ్లిషరుకేగాని పాఠకుడికి లాభంలేదు కదా—నవల కొన్నందుకు పాఠకుడి కివ్వబడే వాగ్దానమేమిలేదు నా? మరి పాఠకులీ నవలలనెందుకు ఆద

రిస్తున్నారు?....జవాబు స్ఫురించలేదు

విమర్శ ప్రయోజనం ఏమిటి? : తకుల ఆలోచనలను సక్రమమైను దారికి ళ్ళిం చడం! మహిళల రచనలపై ి ర్శలు వచ్చేక పాఠకుల ఆలోచనలు మారి ఆ రహా రచనలు ఆగిపోయాయా? లేదు సరి: పెరి గాయి! అయినా విమర్శలు ఆగాయ ఆగ లేదు. అటు విమర్శలూ ఆగక, ఇ రచ నలూ ఆగకపోతే — రచయిత్రులూ వారి విమర్శకులూ ఒకే తరహా మనుషులని నుకో వచ్చునా?....జవాబు స్ఫురించలేదు.

దేశంలో సామాన్య ప్రజలను : పీడి స్తోన్న ముఖ్య సమస్యలేమిటి? అ ానం, అమాయకత్వం, నిరుద్యోగం వ రాలు ఎన్నో. వీటిలోకి మహిళల రచన: ూడా వస్తాయా? రావు. అటువంటప్పుడు ఇతర ముఖ్య సమస్యలపై దృష్టిని కేంద్రీ: ంచక ఈ సమస్య గురించి సహృదయ యిన సాహితీ పరులందరూ పట్టించుకో ానికి కారణమేమిటి? బహుశా సాహిత్యం అధో గతికి పోతోందన్న బాధ వారికి క: ిడం. అదే నిజమైతే సాహిత్యం అధోగతికిపో ండా వుండటానికి వారు చేస్తున్న ఇతరప్ర ్నా లేమిటి—ఉదాహరణకు తాము మ ివిగా భావించే రచనలను పలువురి దృ లోకి తీసుకు రావడానికి ప్రయత్నిస్తున్నారా? ుహి ళల రచనల గురించి విమర్శలు వ: నంత వేగంగా—ఇతర ప్రయత్నాలేమీ జ: ిడం లేదు. ఎందువల్ల?

ఈ ప్రశ్నకు జవాబు ఆలోచిస్తూ ి నా కింకో పెద్దప్రశ్న స్ఫురించింది.

అసలు సాహిత్యపు మంచి చెడ్డల నిర్ణ యించే దెవ్వరు?


ఈ ప్రశ్నదగ్గర నేను ఆగిపో ిను. ఒకప్పుడు సాహిత్యమంటే పద్యక: ్వమే అనేవారు. దానికి విప్లవంగా పది: ిదికీ అర్థమవడంకోసం భావకవిత్వం వ: ింది. కొంతకాలం దాన్నిసడించడం జరిగిం: కానీ కాలక్రమాన అది బలపడింది. ఎంద ంటే ఆ విధంగా ఎక్కువమంది కవులు కాగ: రు. కానీ నా ప్రశ్న అలాగే వుండిపో ింది! సాహిత్యపు మంచిచెడ్డలు నిర్ణయించేద రు?

పాఠకులు కారా?

కారనే అనిపిస్తోంది.

రోజూ అరుణ నన్ను వ్యాసం ి ంచి అడుగుతోంది. తయారవుతోందని చె తూ దాటవేస్తున్నాను.

జీవితంలో దీపావళి — బాంబు



"ఇంతకాలం పట్టదు మీకు? నాకు వ్యతి రేకంగా రాయడాని కిష్టంలేక దాటవేస్తు న్నారు...." అంది అరుణ చిన్నబుచ్చుకుని.

"లేదండీ-వ్యాసం పూర్తిగా మీకు ఫేవ రబుల్‌గా వస్తోంది. కానీ ఒకప్రశ్న గురించి ఆలోచిస్తోన్నాను. అది నేను స్వయంగా ఆలోచించ దల్చుకున్నాను. ఒకటి రెండు రోజులలో పూర్తి కావచ్చును" అన్నాను నేను.

ఈరోజు బజార్నించి రాగానే భాస్క రావు నా శ్రీమతితో వంటింట్లోకి వెళ్ళగానే అరుణ అడిగిన మొదటిప్రశ్న—"వ్యాసం పూర్తి చేస్తారా, చేయరా?"

"చేస్తాను...."

"రేపటిలోగా నాకు జవాబివ్వకపోతే నేను రచనలు చేయడం మానేస్తాను. నాది తిరుగు లేని నిర్ణయం" అంది అరుణ.

"ఇప్పుడు మానేసినా—వ్యాసం పూర్త య్యాక ఎలాగూ మొదలెడతారు!" అన్నాను నేను నవ్వుతూ.

"అదేంకాదు, నేను చాలా సీరియస్‌గా చెబుతున్నాను. రేపురాత్రి మీరు వ్యాసం పూర్తి చేయకపోతే నేను రచనా వ్యాసంగం నుండి నిష్క్రమిస్తాను...." అంది అరుణ అదేదో నాకు బెదిరింపు అన్నట్లు.

"మీ రచనలను సమర్థించుకుంటూ వ్యాసం రాసుకోలేని మీరు రచనా వ్యాసంగం నుంచి నిష్క్రమించినా ఫరవాలేదు"అన్నాను నేను విసుగ్గా.

అరుణ యీ సవాల్‌కు సిద్ధపడ్డట్లే కన బడింది. "ఇందులో నా తప్పేమీలేదు. నేను వీణ మీట గలను. అది కొందరు శ్రోతలకు ఆనందం కలిగిస్తుంది. ఎందుకు ఆనందం కలిగిస్తుందో నేను చెప్పలేక పోవచ్చును. అంతమాత్రాన నేను వీణ వాయించడానికి తగనంటారా?"

అరుణ జవాబులాగా చెప్పింది. నేను నవ్వి "వీణ నాదానికి సంబంధించినది. సాహిత్యం ఆలోచనకు సంబంధించినది. ఆలోచనా శక్తివున్న ప్రతివాక్కరూ ప్రశ్నకు జవాబు చెప్పగలుగుతారు" అన్నాను.

"అయితే వినండి-మనది ప్రజారాజ్యమే కావచ్చుగానీ ప్రజల అవసరాలకు విలువ లేదీ దేశంలో. ఈ విషయం మన సాహిత్యం చూస్తే తెలుస్తుంది. జానపదుల గేయాలను కానీ, వీధినాటకాలను కానీ మనం సాహి త్యంగా గుర్తించలేదు. నిండు కొలువులో కొద్దిమంది వళ్ళువాచిన వాళ్ళు ఆనందించే ఆడంబర పద్య కవిత్వానికే సాహిత్యమని పేరుపెట్టి మిగతాదంతా చౌకబారుగా తీసిపారే శాం. తర్వాత ఇటీవల భావకవిత్వం వచ్చింది. అది అక్షరజ్ఞానంగల వారిలో ఎంతమందికి అందుబాటులో వుంది? చదువుకున్న వారిలో యెంతమందిని ఆకర్షించ గలుగుతోంది? ఇలాంటివి మనం ఆలోచించం. లక్షలాది ప్రజల నుర్రూతలూగిస్తూన్న మా నవలలు ఉత్తమ సాహితీపరులకు కంటగింపయ్యాయి. ప్రజాదరణకు నోచుకున్నదేదీ విలువైనదిగా గుర్తించబడని ఈ దేశంలో మా రచనలకు కూడా గుర్తింపు ఉండదు" అంది అరుణ.

"ఈ విషయం గ్రహించారుకదా?
మీకు బాధ ఎందుకు? మెజారిటీ మీపక్షాన ఇ
ప్పుడు కొంతమంది యేమనుకుంటే యే
"ఏమీలేదు. ఈ ఉడుకుబోతుల అ
న్ని రచ్చకీడ్చి వీళ్ళ అసలురంగు బ
పెట్టాలనివుంది. విద్యాధికులన్న చ
సాహిత్యపు టవసరం వుంటుంది. వారి
సరం మేరకు పుస్తకాలు వస్తున్నాయి.
తమ అభిరుచుల మేరకు విద్యావంత
పుస్తక పఠనం చేస్తున్నారు. మెజారిటీ
కులు మా రచనలను అభిమానిస్తున్నా
అంతమాత్రాన కొందరు మా రచనలను
హేళన చేస్తున్నారంటే అర్థమేమిటి? అ
సంఖ్యాకులు ఆమోదించే ప్రతీదీ ఈ దేశం
అవహేళన చేయదగ్గది అనేకదా! అటువ
వాటిపై చిన్నచూపు చూడాలనేకదా!" అ
అరుణ ఆవేశంగా.

ఆమె ఆవేశంలో ఉన్నదని గ్రహిం
నేను ఎక్కువగా మాట్లాడలేదు. కానీ మ
నాడు రాత్రికి ఆమెకు వ్యాసం పూర్తిచే
నని మాత్రం మాట యిచ్చాను. ఆమెవె
ళ్ళోయాక ఆమె చెప్పిన మాటలతో నా వ్యా
నికి తుదిమెరుగులు దిద్దాను.

ప్రజల్లో ఇప్పుడు విద్యావంతు లెక్కు
వున్నారు. వారు మెదడుకు పదనుబెట్టే ర

నల కంటే సామాన్యమైన కాలక్షేపం కలిగించే రచనలు కావాలని కోరుకుంటున్నారు. అందులో తప్పేమీలేదు. చాలా కాలంగా గుర్తించబడకుండా వదిలివేయబడ్డ అవసరమిది! ఇన్నాళ్ళకు తీరుతోంది. ప్రజలానందిస్తోన్నారు. రచనలు వస్తున్నాయి.

వ్యాసం పూర్తయింది కానీ నేను అరుణకు వెంటనే ఇవ్వలేదు. మర్నాడు రాత్రి వరకూ గడువున్నది కదా అని ఆగాను. అది మంచిదే అయింది.

మర్నాడు సాయంత్రం మేము బర్మా జనరల్ స్టోర్సుకు వెళ్లాం. నా శ్రీమతి చూసిన గ్లాసులసెట్టు అక్కడ అలాగే వున్నది.

శ్రీమతి ఆ సెట్టుతీసి చూపించమని అడిగింది! షాపు అతను చూపించాడు.

"బాగుంది కదూ?" అన్నాను నేను యథాలాపంగా. నేను ఇలాంటి వస్తువుల గురించి అట్టే ఆలోచించకుండా శ్రీమతి తృప్తికోసం అలా అంటూంటాను.

"ఛీ! ఇది ప్లాస్టిక్‌ది. గాజుదనుకున్నాను" అంది శ్రీమతి.

"అయితేయేం-బాగుందికదా?" అన్నాను.

"కొంటూ కొంటూ ప్లాస్టిక్‌వేం కొంటాం. వద్దులెండి. గాజుది కాదుకాబట్టే ఇంతచవగ్గా ఉంది" అంది శ్రీమతి. అదామె కొనడానికి అంగీకరించలేదు.

నా బుర్రలో హఠాత్తుగా ఏదో మెరిసింది.

గాజు వస్తువులు అందంగా వుంటాయి. కానీ పగిలిపోతాయి. ఎన్నో శతాబ్దాల తరువాత మనిషి ప్లాస్టిక్ కనిపెట్టాడు. అదిప్పుడు నిత్యావసర వస్తువు. మామిడాకుల తోరణాలు, ఫ్లవర్ వాజుల్లో పువ్వులు, చెంబులు, గ్లాసులు, పళ్ళాలు—వగైరాలు ఎన్నో సామాన్యుడికి అందుబాటైన సరసమైన ధరల్లో ప్లాస్టిక్ వస్తువులుగా వస్తున్నాయి. ఆ వస్తువుల్లో ఎంతో పనితనమున్నది. వాడకానికీ, అలంకరణకూ కూడా ఆ వస్తువులు ఎక్కువ కాలం మన్నుతాయి. ఇప్పుడు ప్లాస్టిక్ సామాన్యుడి పాలిటి వరం!

కానీ దానికి విలువ లేదు. గాజు వస్తువులకున్న గౌరవంలేదు. మన్నిక లేకపోయినా ఖరీదు ఎక్కువయినా గాజు వస్తువులను గౌరవించునట్లు ప్లాస్టిక్ వస్తువుల నెవ్వరూ గౌరవించరు. అందుక్కారణం అవి అధిక సంఖ్యాకుల అవసరాన్ని తీరుస్తూండడమేనా? అధిక సంఖ్యాకుల అవసరాన్ని తీరుస్తూండడమువల్లనే మహిళల రచనలను మంచి సాహిత్యంగా కవిమాన్యులు గుర్తించడము లేదా?

అన్నమాట ప్రకారం ఆ రాత్రికి వ్యాసం పూర్తిచేసి అరుణకు ఇవ్వగలిగాను. ★


DIWALI SEASON'S GREETINGS
TO
**JYOTI**
*AND ALL ITS READERS*
*FROM*

**HEMANT AUTOMOBILES**
**BARODA**